# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

జిల్లా అనుబంధం

మంగళవారం,జూన్, 10,2025 | పేజీలు : 8


## నేడు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే

యాదాద్రి(జూన్ 09)వలిగొండ ప్రజాదర్బార్ న్యూస్: మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వం నుండి ఇండ్లులేని నిరుపేదలకు మంజూరైన ఇండ్ల మంజూరు పత్రాలను నేడు 11:30 గంటలకు స్థానిక దేవిశ్రీ గార్డెన్లో స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా లబ్దిదారులకు పంపిణి చేయనున్నట్లు స్థానిక ఎంపిడిఓ జితేందర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.లబ్ధిదారులు సకాలంలో పాల్గొనాలని ఆయన కోరారు.

## కోటి మంది మహిళలను

# కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

**- పెట్రోల్ పంప్ ఏర్పాటు అనువైన స్థలాలను వెంటనే ఎంపిక చేయాలి- సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన భూములను 10 రోజుల్లో గుర్తించాలి- జూన్ 12 న పండగ వాతావరణం లో పాఠశాలల పున ప్రారంభం చేయాలి- బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి సీతక్క**

రాజన్న సిరిసిల్ల, జూన్ 09, ప్రజాదర్బార్ ప్రతినిది: తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళా సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో పలు కార్యక్రమాలు చేపడుతున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్ %డ% గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీ రాజ్ %డ% గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) ,సి.ఎస్ కే.రామ కృష్ణా రావు లతో కలిసి బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. లిఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని ఇందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలలో మహిళా సంఘాలకు పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, ఒక పెట్రోల్ పంప్ ఏర్పాటు వల్ల 10 కుటుంబాలు బాగు పడతాయని మంత్రి అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్స్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన, ఆర్టీసీ కు అద్దె బస్సులు నడపడం వంటి అనేక కార్యక్రమాల అమలు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నవంబర్ నాటికి జిల్లాలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలని ఈ మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గత నవంబర్ మాసంలో శంకుస్థాపన చేసుకున్నామని, చాలా జిల్లాలో వీటి పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ల సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువు లోపు పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టు పనులు వేగంగా జరిగాయని, దీనికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. జూన్ 12న పాఠశాలలో పునః ప్రారంభోత్సవం సందర్భంగా పండగ వాతావరణం లో పిల్లలకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేయాలని పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో మహిళలకు అవగాహన కల్పిస్తూ నూతన మహిళ సంఘాలను ఏర్పాటు చేయాలని, పేదరికం అధికంగా ఉండే ప్రాంతాలలో అవగాహన కల్పిస్తూ మహిళా గ్రూపుల వల్ల కలిగే బెనిఫిట్స్ పై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర రుణాల కోసం మహిళలు పోయే దుస్థితి రాకుండా, జిల్లాలో పూర్తి స్థాయిలో నూతన మహిళా సంఘాలను తయారు చేసి మహిళలను గ్రూపు లలో చేర్పించాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియ గాంధీ జయంతి నాటికి పూర్తి చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం సబ్ స్టేషన్ పరిధిలో 8 ఎకరాల అనువైన భూమి 10 రోజుల్లో గుర్తించాలని అన్నారు. సీ.ఎస్ కె.రామ కృష్ణా రావు మాట్లాడుతూ,లి ప్రస్తుతం రాష్ట్రంలో బడి బాట కార్యక్రమం నడుస్తుందని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యా సంవత్సరం ప్రారంభంలో తీసుకోవాల్సిన చర్యలు సంపూర్ణంగా చేపట్టాలని అన్నారు. విద్యార్థుల మీద, ఉపాధ్యాయుల జీతాలు పట్ల, పాఠశాలల మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం భారీ ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని, సంపూర్ణంగా వినియోగం లోకి రావాలని అన్నారు. 100 శాతం పిల్లలు బడులలో ఎన్ రొల్మెంట్ కల్గి ఉండాలని అన్నారు.బడికి వచ్చే పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని



అన్నారు. వేసవి సెలవులలో జిల్లా కలెక్టర్ల సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు లక్షా 12 వేల ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు నూతన బోధన పద్ధతుల పై శిక్షణ అందించామని అన్నారు. 10వ తరగతి పూర్తిగా సాధించిన విద్యార్థులు తప్పనిసరిగా పై చదువులు చదివేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని సీ.ఎస్ సూచించారు. పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల పిల్లలకు పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. బడి బాట కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలు, ఏ.ఐ టూల్స్ ద్వారా అందిస్తున్న ప్రాథమిక విద్య, డిజిటల్ తరగతులు, పాఠశాలల్లో వచ్చిన మార్పులను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ పెంచాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలతో ప్రత్యేక సమావేశంలో నిర్వహించే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన రోల్మెంట్ గురించి చర్చించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 20 లక్షల పైగా విద్యార్థులు చదువుతున్నారని, పిల్లలు ఏం నేర్చుకుంటున్నారు బడులలో అనే అంశం పట్ల మనం మరింత మెరుగు పర్చుకోవాల్సి ఉంటుందని అన్నారు. తొలిమెట్టు కార్యక్రమం మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, దీని పై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి రెగ్యులర్ గా తనిఖీలు చేయాలని సీ.ఎస్ ఆదేశించారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను రూపొందించాలని పెట్టుకున్న లక్ష్యం నెరవేరాలంటే మహిళలను భాగస్వామ్యం చేయడం చాలా కీలకమని సీ.ఎస్ పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ వాణిజ్య వ్యాపార యూనిట్ల మహిళల చే గ్రౌండింగ్ చేయాల్సి ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఏకరూప దుస్తులు కుట్టిన మహిళలందరికి కుట్టు కూలీ 75 రూపాయల ప్రభుత్వం విడుదల చేసిందని, ఈ నిధులను సంబంధిత మహిళలకు త్వరగా చేరేలా చూడాలని అన్నారు. 110 కోట్ల రూపాయలతో 22 నూతన జిల్లాలో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి భవనాలను నిర్మిస్తుందని, వీటిలో ప్రభుత్వం 19 కోట్ల రూపాయల విడుదల చేసిందని, కలెక్టర్ స్థానిక పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో రివ్యూ నిర్వహించి పనులు వేగవంతం చేయాలని, నవంబర్ 19 నాటికి ఇందిరా మహిళా^పూర్తి కావాలని అన్నారు. నారాయణపేట జిల్లాలో మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ ఏర్పాటు చేశామని , అదే విధంగా అన్ని జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటు చేసేందుకు కలెక్టర్ అనుకూలంగా ఉన్న 6 నుంచి 10 గుంటల భూమి గుర్తించాలని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు డిఆర్డిఓ శేషాద్రి డిడబ్ల్యుఓ లక్ష్మీ రాజం, జిల్లా విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రులు సుడిగాలి పర్యటన





మిర్యాలగూడ,జూన్9(ప్రజాదర్బార్)నల్గొండ జిల్లా మిర్యాలగూడలో ఈరోజు సాయంత్రం మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు సుడిగాలి పర్యటన జరిపారు.స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అధ్యక్షతన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు సన్న బియ్యం పంపిణీ చేసిన అనంతరం అధికలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రానున్న మూడున్నర ఏళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామన్నారు. మొదటి విడత న నియోజకవర్గానికి మూడు వేల ఐదు వందలు చొప్పున 22500 కోట్లు ఇస్తున్నామని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు ప్రతి సోమవారం బిల్లులు చెల్లిస్తామన్నారు.రాబోయే వారం, పది రోజుల్లో పైలెట్ గ్రామాలలో గృహప్రవేశాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.400 చదరపు అడుగులు నుండి 600 చదరపు అడుగులలోపు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేలా నిర్ణయించడం జరిగింది అని తెలిపారు.లబ్ధిదారులు ఎంత త్వరగా ఇల్లు పూర్తి చేసుకుంటే అంత త్వరగా బిల్లు ఇస్తామని హామీ ఇచ్చారు.పేదవాడి కల నెరవేర్చాలి అన్నదే తమ లక్ష్యం అని చెప్పారు.అందుకే మొదటి విడత రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామన్నారు.గతంలో కూడా తాము అధికారంలో ఉన్నప్పుడే అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి నిర్మించామన్నారు.అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లతో పేదలకు అందించాలన్నది ప్రభుత్వ నిర్ణయం.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతూ సంక్షేమ పథకాలన్నింటినీ అమలు చేస్తున్నాము.ఆగస్టు 15 నాటికి భూ భారతి ద్వారా భూములు ఉన్న ఆసాములకు పూర్తి స్వేచ్ఛను కల్పిస్తాం.ఈ నెల 20 నుండి ఆగస్టు 15 నాటికి ఈ సమస్యలను పరిష్కరించనున్నాము.భూభారతి చత్తాన్ని దేశ వ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో పర్యటించి అన్ని విషయాలను క్రోడీకరించి అద్భుతమైన చట్టాన్ని తయారు చేసాము.ఏప్రిల్ 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పుట్టినరోజున ప్రజలకు అంకితం చేశాము.భూ భారతి రెవెన్యూ సదస్సులలో అధికారులే దరఖాస్తులు రాస్తారు... భూ సమస్యల పరిష్కారానికి ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదు.తాసిల్దార్, ఆర్డిఓ ,కలెక్టర్ తప్పులు చేస్తే సీసీఎల్ఏ వరకు అప్పీల్ చేసుకునే అధికారం ఉంది.ధరణిలో ఇలాంటి అవకాశం లేదు.దేశానికి మన రెవెన్యూ వ్యవస్థ రోల్ మోడల్ గా ఉండబోతున్నది.వచ్చే అసెంబ్లీలో ఎన్నికల్లో భూభారతి చట్టాన్ని రెఫరండంగా పెట్టుకుని వెళ్తాం.పేదల కోసమే ప్రభుత్వం పని చేస్తున్నదిసాదా బై నామాలకు సంబంధించి 9 లక్షల 25 వేల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి.ధరణిలో వీటి పరిష్కారానికి అవకాశం లేదు.భూ భారతిలో అలాంటి అవకాశాన్ని కల్పించాము.ఆధార్ కార్డులాగే ఆధార్ కార్డుని ఇచ్చి ఖాతా నెంబర్ ను ఇస్తున్నాము.రానున్న 30 రోజుల్లో రాష్ట్రంలో ఆరు వేల మంది లైసెన్స్ డ్ సర్వేయర్ ల ను నియమించనున్నాము.పదివేల 956 రెవిన్యూ గ్రామాలలో గ్రామ పాలన అధికారులను నియమించనున్నాము.ప్రతి డిసెంబర్ 31న జమాబంది ఏర్పాటు చేసేలా చట్టం లో పెట్టాము. రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.ఇందిరమ్మ ఇండ్ల కోసం 18 లక్షల దరఖాస్తులు రాగా , దాదాపు 16 లక్షల50 వేల వరకు ఇందిరమ్మఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని నిర్ణయం.. ప్రతి నియోజకవర్గంలో 3500. ఇండ్లు ఇస్తున్నాం.చాలా ఏళ్ళ తర్వాత ఇండ్లు వస్తున్నాయి.రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.మిర్యాలగూడ ప్రాంతంలో కృష్ణా నదిపై మిగిలిపోయిన ప్రాజెక్టులతో లిఫులను మొదలు పెట్టి పూర్తి చేస్తామని తెలిపారు. నాగార్జునసాగర్జి ఎడమ కాలువ మరమ్మత్తులకు త్వరలోనే ఏడు కోట్ల రూపాయలు మంజూరు చేస్తాం తెలంగాణకు కృష్ణా జలాలలో తెలంగాణకు న్యాయం జరిగేలా పోరాడి తీరుతాం మా హయాంలోనే ఎస్ఎల్బీసీ టన్నెల్ను పూర్తి చేస్తాం.30 టీఎంసీల ద్వారా ఉమ్మడి నల్గొండ జిల్లాలో సాగు నిరందీస్తాం.ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి, బునియాదిగాని కాలువ పనులు పూర్తిచేసి తీరుతాం.ఉమ్మడి నల్గొండ జిల్లాలోని అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేస్తాం.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ లో ఇప్పటివరకు పండించని విధంగా రికార్డు స్థాయిలో వరి ధాన్యాన్ని పండించి ఖరీఫ్, రబీలలో 280 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించి తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచింది.వరి కొనుగోలు చెల్లింపుల లో భాగంగా 12 లక్షల మంది రైతులకు 15126 కోట్ల రూపాయలు చెల్లించాము.యాసంగి లోనే 73 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశాం. సన్నధాన్యానికి 500. బోనస్ ఇచ్చాము.సన్న బియ్యం కింద అర్హులైన ప్రతి ఆరు కిలోల బియ్యం చొప్పున ఇస్తున్నాం.అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నాము.రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.రాష్ట్రంలో ప్రతి నియోజక వర్గం వారీగా 3500 మందికి ఐదు లక్షల రూపాయల చొప్పున ఇండ్ల నిర్మాణం.. ఈ ప్రభుత్వంలో పేదలు బాగుండాలని ప్రతి పేదవాడికి 5 లక్షలతో ఇళ్లు కట్టిస్తున్నాం .. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం.. పెదలందరుబాగు ఉండాలనేది మా ఆకాంక్ష ... గత ప్రభుత్వం కావాలనే ఎస్ఎల్బీసీ పూర్తి చేయలేదు. ధర్మారెడ్డి,పిల్లయిపల్లి అన్ని పూర్తి చేస్తాము జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం.ఈ కార్యక్రమంకి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ ,రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్,సబ్ కలెక్టర్ నారాయణ,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, తాసిల్దారులు ఇతర అధికారులు, తదితరులు హాజరయ్యారు

## లైన్స్ క్లబ్ ఆఫ్ తొలి మహిళ అధ్యక్షురాలుగా కమల రాజశేఖర్

## ఆధ్యాత్మిక, సేవ రంగంలో విశిష్ట సేవలు అందిం చిన కమలా రాజశేఖర్

### ఆదివారం రాత్రి ప్రమాణస్వీకారం చేసిన నూతన కార్యవర్గ సభ్యులు-పాల్గొన్న ఎమ్మెల్యే వెంకటరావు




భద్రాచలం/భద్రాద్రి కొత్తగూడెం జూన్ 9 ప్రజా దర్బార్ భద్రాచలం కమ్మ సత్రం నందు లయన్స్ క్లబ్ అఫ్ భద్రాచలం వారి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ నూతన కమిటీ 25-26 సంవత్సరానికి గాను 32వ అధ్యక్ష,కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్య క్రమం నిర్వహించారు.లయన్స్ క్లబ్ తొలి మ హిళా అధ్యక్షురాలు కమల రాజశేఖర్ ప్రమా ణ స్వీకారం చేశారు.కమల రాజశేఖర్ చదువుకునే రోజుల్లోనే పలు సేవా కార్యక్రమాలు చేపట్టే వారి ని తన సన్నితులు పేర్కొన్నారు.బి ఏ చదివిన కమలా రాజశేఖర్ తన తండ్రి వైద్యులు కావ డంతో పేదవారి కష్టాలు ఎలా ఉంటాయో కల్లా రా చూసిన వ్యక్తి.చదువు అయిపోయిన తర్వా త భద్రాచలం ఏజెన్సీ ప్రాంతమైన దుమ్ముగూ డెం మండలం లక్ష్మీనగరం గ్రామానికి చెందిన ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు పిన్నింటి రాజశే ఖర్ తో వివాహం జరిగింది.భద్రాచలం ఏజెన్సీ అంటేనే గిరిజను ఎక్కువగా ఉండే ప్రాంతం, మొదట నుండి కమల రాజశేఖర్ కి సేవ చేయ టం అంటే చాలా ఇష్టం,వివాహం అయిన తర్వాత డాక్టర్ రాజశేఖర్ కూడా ప్రోత్సహిం చడంతో పేద మధ్యతరగతి ప్రజలకు సేవ చే యటం అదృష్టంగా భావించిన కమల రాజ శేఖర్, 2011లో వికాస తరంగణి సంస్థ ద్వారా ఆధ్యాత్మిక సేవా రంగంలో తొలి అడుగులు వేస్తూ,శ్రీ సీతారామచంద్ర స్వామి వారి సేవలో ప్రతిరోజు సేవ చేస్తూ భక్తులకు తన వంతుగా సాహాన కాలలో అందిస్తూ వస్తున్నారు.లైన్స్ క్లబ్ మెంబెర్గా 32 సంవత్సరాలుగా కొనసా గుతూ 2025,26 సంవత్సరానికి గాను లైన్స్ క్లబ్ తొలి మహిళ అధ్యక్షురాలు కావడం విశే షం.దుమ్ముగూడెం మండలంలోని సొంత గ్రా మం లక్ష్మీనరం,సున్నం బట్టి గ్రామాలలో ఆల యాలను నిర్మించి భక్తులకు స్వామివారి సేవ లను అందించేందుకు దోహదపడ్డారు.భద్రా చలం పట్టణంలోని బస్టాండ్ వెనక శివానంద ఆశ్రమం అధ్యక్షురాలుగా కొనసాగుతూ ఎంతో మంది అనాధలకు చేయూత నిస్తున్నారు.కమ ల రాజశేఖర్ గోదారి వరదల సమయం లోనూ కరోనా సమయంలోను ప్రజలకు పలు రకా లుగా సేవలందించారు.ఆమె లైన్స్ క్లబ్ తొలి మహిళ అధ్యక్షురాలు కావడం పట్ల రాజకీయ నాయకులు,పట్టణ ప్రముఖులు,వ్యాపారస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం పని చేస్తా.. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

### ఫార్చ్యూన్ ఎన్ క్లేవ్ డ్రైనేజీ అవుట్ లెట్ సమస్యకు శాశ్వత పరిష్కారం -1 కోటి 89 లక్షల వ్యయంతో బాక్స్ డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన

అల్వాల్, జూన్ 09 (ప్రజాదర్బార్): ప్రజల సమస్యలు పరిష్కరించడానికి నిరంతరం పని చేస్తానని మల్కాజ్గిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ పరిధి కౌకుర్ లోని ఫార్చ్యూన్ ఎన్ క్లేవ్ లో డ్రైనేజీ అవుట్ లెట్ లేకపోవడంతో ప్రతిరోజు డ్రైనేజీ నీరు రోడ్లపైన నిలవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్న విషయం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తేవడంతో ఎమ్మెల్యే ఇటీవల అధికారులు, కాలనీవాసులతో కలిసి పర్యటించి పరిశీలించి దానికి శాశ్వత పరిష్కారానికి రూ 1 కోటి 89 లక్షల వ్యయంతో అంచనా వేయించి నిధులు మంజూరు చేయించి ఫార్చ్యూన్ ఎన్క్లేవ్ నుండి హరిప్రియ కాలనీ మీదుగా నాగిరెడ్డి కుంటకు చేరుకునే విధంగా బాక్స్ డ్రైన్ నిర్మాణానికి



శంకుస్థాపన చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఫార్చ్యూన్ ఎన్ క్లేవ్ కాలనీవాసులు గౌతమ్, వినోద్ గౌడ్, సీతారామరాజు, సోమోజీ, భుజంగరావు, సంతోష్, రవికాంత్, పిట్టల శీను, బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, లడ్డు నరేందర్ రెడ్డి, శోభన్ బాబు, లక్ష్మణ్ యాదవ్, వెంకటేష్ యాదవ్, సందీప్ రెడ్డి, హనుమాన్ చారి, తిరుపతయ్య, సతీష్, మల్లేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాశీపురం కాలనీ పార్కును రక్షించండి



అల్వాల్, జూన్ 09 (ప్రజాదర్బార్): కాశిపురం కాలని హౌసింగ్ పార్కును ఆక్రమణదారులను కాపాడాలని కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కోరారు. సోమవారం అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో డిసీ శ్రీనివాస్ రెడ్డికి కాలనీ పార్కును రక్షించాలని కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు వినతిపత్రం అందజేశారు. వారి విన్నపం మేరకు కాలనీ చుట్టు ప్రహరీ గోడ, గేటు నిర్మించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఆక్రమణదారుల కేసు కోర్టులో పెండింగ్ లో ఉన్నందున పార్కు కాలనీకి చెందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కాలనీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మహిపాల్ రావు, దేవేందర్ రెడ్డి ఉన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

### - పేదలందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లు.-పేదవాడి సొంతింటి కలను నిజం చేస్తాం..- బావుసింగ్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే...-కొత్తపేట, గిద్దెముత్తారం, నవాబుపేట గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే.



భూపాలపల్లి ప్రజాదర్బార్ ప్రతినిధి జూన్ 9. పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు భూపాలపల్లి నియోజకవర్గం చిట్యాల మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. చిట్యాల మండల కేంద్రంతో పాటు ఒడితల, పాశిగడ్డతండా, గోపాలపురం, కొత్తపేట, బావుసింగ్ పల్లి, జడలపేట, వరికోల్ పల్లి, నైన్ పాక, అందుకుతండా, గిద్దెముత్తారం, కాల్వపల్లి, నవాబుపేట, తిరుమలాపూర్, జూకల్, చల్లగరిగ గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే టెంకాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయా గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరీ పత్రాలను జిల్లా హౌసింగ్ పీడీ, ఎంపీడీఓ, ఎమ్మార్వో లతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై మంజూరీ పత్రాలను అందజేశారు. కొత్తపేట గ్రామంలో నరేగా నిధులు రూ.15 లక్షలతో ఆర్ అండ్ బీ రోడ్డు నుండి స్మశాన వాటిక వరకు కొత్తగా వేసిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం బావుసింగ్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. గిద్దెముత్తారం గ్రామంలో రూ.15 లక్షలతో సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. నవాబుపేట గ్రామంలో రూ.10 లక్షలతో కొత్తగా నిర్మించిన ఐకేపీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన బాగుంటుందన్నారు. గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని, ఎక్కడ లంచాలకు ఆస్కారం లేకుండా ఇండ్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాజకీయపార్టీలకు అతీతంగా పేద, నిరుపేదలకు మొదటి విడతలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వం పెట్టే ప్రతీ రూపాయి కూడా పేదలకు ఉపయోగపడాలని తాము ప్రయత్నిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా ఇవ్వని ప్రతిపక్ష నాయకులు ఈరోజు ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేస్తుంటే చూసి ఓర్వలేక శిలాఫలకాల ధ్వంసానికి పాల్పడుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా ప్రభుత్వం భూపాలపల్లి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే ఇటువంటి పనులకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. మేము చేస్తున్న అభివృద్ధి పనులకు అడ్డుతగిలితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసిన శిలాఫలకాలను ధ్వంసం చేయడం పిరికిపంద చర్య అని అన్నారు. కొత్తపేట, నైన్ పాక గ్రామాలల్లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.



# మృతి చెందిన మున్సిపల్ ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక సాయం



అల్వాల్, జూన్ 09 (ప్రజాదర్బార్) : అల్వాల్ సర్కిల్ లో ఇటీవల జిహెచ్ఎంసి అల్వాల్, జిహెచ్ఎంసి మల్కాజ్గిరి సర్కిల్ లో ఎస్ఎఫ్ఐ ఉద్యోగి నాగరాజు అకాల మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు వారి కుటుంబానికి రూ 5 లక్షలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు రాజేంద్రనాథ్, ప్రేమ్ కుమార్, పిసిసి డెలిగేట్ ఆర్ చంద్రశేఖర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, ఏ బ్లాక్ ప్రెసిడెంట్ అల్వాల్ నిమ్మ అశోక్ రెడ్డి, బి బ్లాక్ అద్యక్షుడు మల్కాజ్గిరి వెంకటేష్ యాదవ్, మల్కాజ్గిరి బ్లాక్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి కే శ్రీనివాస్, జీ కృష్ణ గౌడ్, సురేందర్ రెడ్డి, మల్లికార్జున్, శ్రీశైలం, బాబు, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ.. మహా ధర్నా

## ..సీతారాం ప్రాజెక్టు నీళ్లు రైతాంగానికి అందించాలి.. బిఆర్ఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు దిండిగల

ఇల్లందు, జూన్9( ప్రజా దర్బార్): సీతారామ ప్రాజెక్టు నీళ్లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల రైతాంగానికి సాగునీరు ద్వారా అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సోమవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు దిండిగల రాజేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నుండి ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నినాదిస్తూ తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షుడు దిండుగల మాట్లాడుతూ అమలుకు సాధ్యం కానీ ఆరు గ్యారెంటీలోని 13 అంశాలను వంద రోజులలో అమలు చేస్తామని ప్రతి ఇంటికి గ్యారెంటీ కార్డులను పంచి ప్రజలను మోసం చేశారని కాంగ్రెస్ అంటేనే వంచించడం అని, అది అభయహస్తం కాదు అరాచక హస్తమని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర మేల్కొని ఆరు గ్యారెంటీలలోని 13 అంశాలను తక్షణమే అమలు చేయాలని,



మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక్కసారి గద్దెనెక్కడం కోసం అన్ని రకాల వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అన్నారు. రైతులను, మహిళలను, విద్యార్థులను, యువతను ఇలా చెప్పుకుంటే పోతే ఏ ఒక్కరిని వదలకుండా అందరిని మార్పు అనే మాయలో పడేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల తిరుగుబాటు ప్రారంభమైందని, రాబోయే కాలంలో రాష్ట్రంలో ఏర్పడేది కచ్చితంగా గులాబీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. గ్యారెంటీలను అమలు చేయకపోతే ప్రజల పక్షాన నిలబడి కొట్లాడుతామని, ఇచ్చిన మాట నిలబెట్టుకొని,, ప్రజలకు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను అందించే వరకు ప్రభుత్వాన్ని వదిలేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ,మండల రైతులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు మహిళా విభాగం, యూత్ విభాగం, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో దరఖాస్తులను వేగంగా పరిష్కరించండి:జిల్లా కలెక్టర్

నిర్మల్, జూన్ 9 (ప్రజాదర్బార్, ప్రతినిధి)ప్రజా వాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ప్రతి దరఖాస్తులో పేర్కొన్న అంశాన్ని సమగ్రంగా పరిశీలించి, వాస్తవ స్థితిగతులను పరిగణనలోకి తీసుకొని తక్షణమే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వర్షాకాలం నేపథ్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో శానిటేషన్ చర్యలు నిర్లక్ష్యం కాకుండా నిర్వహించాలని సూచించారు. స్కూల్లు, హాస్టళ్ళు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు ఎరువులు, విత్తనాల సరఫరాలో ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై సమీక్ష చేసి, పనుల్లో వేగం తీసుకురావాలని సూచించారు. ప్రజల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్క శాఖ సమన్వయంతో పనిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డివో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఒత్తిడి దూరం.

# ఎస్ బి పల్లి లో ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

## విజేతలకు బహుమతులు అందజేత-

## అందజేసిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ.

కొత్తూరు, జూన్ 09 (ప్రజా దర్బార్): క్రీడలతో మానసిక ఒత్తిడి దూరమవుతుందని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ అన్నారు. మండలం లోని ఎస్.బి. పల్లి గ్రామంలో ఎర్ర శ్రీకాంత్, జామకాయల శివ స్మారకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ముగిసింది. నాలుగు జట్లు పాల్గొన్న ఈ టోర్నమెంట్లో ఫైనల్లో రాయల్ చాలెంజ్, తెలుగు టైటాన్ జట్లు తలపడగా విజేతగా తెలుగు టైటాన్స్ జట్టు, రన్నర్ గా రాయల్ చాలెంజ్ జట్లు గెలుపొందాయి. విజేత జట్టుకు 15 వేల నగదు, రన్నర్ గా నిలిచిన తెలుగు టైటాన్ జట్టుకు పదివేల నగదు తో పాటు షీల్డ్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఐక్యంగా టోర్నమెంట్ విజయవంతం చేయడం పట్ల క్రీడాకారులను ఆయన అభినందించారు. అలాగే గెలుపోటములను పక్కన పెట్టి, క్రీడా స్ఫూర్తిని నింపారని అన్నారు. ఈ టోర్నమెంట్ వల్ల ఎస్.బి. పల్లి గ్రామంలో కొద్ది రోజులు క్రికెట్ సందడి నెలకొననుంది. ఆర్గనైజర్స్ నరసింహ, కోటయ్య, కన్నయ్య లు టోర్నమెంట్ ప్రధాన స్పాన్సర్ అయిన మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వడ్డే బాలయ్య అంబటి నరసింహ, ముకుంద రెడ్డి, బిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు కడల శ్రీశైలం, పిఎసిఎస్ డైరెక్టర్ ఎమ్మె అజయ్, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కుమ్మరిగూడెం పాండు, జామకాయల కృష్ణయ్య, ఎమ్మె కేశవ రాజ్, క్రీడాకారులు కోటయ్య, శివ కృష్ణ, ఇతర క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్‌లో మాన్‌సూన్ రెగట్టా షురూ
## -తొలి రోజు సత్తా చాటిన తెలంగాణ సెయిలర్లు



హైదరాబాద్, జూన్ 09 (ప్రజా దర్బార్) : హుస్సేన్ సాగర్‌లో 16వ ఎడిషన్ మాన్‌సూన్ రెగట్టా సోమవారం ఉత్సాహంగా ప్రారంభమైంది. మొత్తం ఏడు విభాగాల్లో 127 మంది సెయిలర్లు ఈ పోటీలలో పాల్గొంటున్నారు. తొలి రోజు ఆహ్లాదరకమైన వాతావరణంలో తెలంగాణ సెయిలర్లు సత్తా చాటారు. అండర్-19 మిక్స్‌డ్ డబుల్ క్లాస్‌లో తనుజా కామేశ్వర్, శ్రవణ్‌లు పూర్తి ఆధిపత్యం చెలాయించారు. తొలిమూడు రేసులనూ గెలుచుకుని అగ్రస్థానంలో నిలిచారు. ఇదే విభాగంలో రాష్ట్రానికే చెందిన దీక్షిత కొమ్మురవెల్లి, గణేష్ పీర్కట్ల రెండో స్థానంలో నిలిచారు. సబ్ జూనియర్ బాలుర విభాగంలో లోకల్ సెయిలర్ రిజ్వాన్ మహమ్మద్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచి ఆకట్టుకున్నాడు.

# ప్రగతి పనులపై సమీక్షించిన కలెక్టర్



నారాయణపేట జిల్లా ప్రతినిధి, జూన్ 9 ( ప్రజా దర్బార్):విద్యాశాఖ, డీఆర్డీఏ, పంచాయతీ రాజ్ శాఖ ల పరిధిలో కొనసాగుతున్న ప్రగతి పనులపై సోమవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తన ఛాంబర్ లో సమీక్ష జరిపారు.

విద్యాశాఖకు సంబంధించి పాఠశాలల పునః ప్రారంభ రోజు వరకు అన్ని పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు యూనిఫాంలు సరఫరా చేయాలని కలెక్టర్ సూచించారు. అలాగే కేజీబీవీ సిబ్బంది కి శిక్షణ పూర్తయిందా లేదా అని డి ఈ ఓ ను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో బడి బాట కార్యక్రమంలో ఎంతమంది పిల్లలు నమోదు అయ్యారని డీ ఈ ఓ ను కలెక్టర్ ప్రశ్నించగా ఇప్పటి వరకు 349 మంది నమోదు అయ్యారని, వారిలో వివిధ ప్రైవేట్ పాఠశాలల నుంచి 37 మంది నమోదు అయ్యారని డీ ఈ ఓ గోవిందరాజులు తెలిపారు. మండలాల వారీగా పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు ఎంత సరఫరా చేశారో నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులను మరింత వేగంగా చేయించాలని, నిర్ణీత గడువు నవంబరు లోపు ప్రారంభానికి సిద్ధం చేయాలని పీ ఆర్ ఈ ఈ హీర్యా నాయక్ కు ఆమె సూచించారు. సోలార్ పవర్ పాయింట్ ల కోసం గుర్తించిన ప్రభుత్వ భూముల వివరాల గురించి డీ ఆర్ డీ ఏ మొగులప్ప ను అడిగి తెలుసుకున్న కలెక్టర్ వెంటనే ప్రక్రియను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో యూడీ ఐ డీ (సదరం) స్లాట్ల పెండింగ్ పై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఎప్పటికప్పుడు పెండింగ్ ను క్లియర్ చేసేందుకు ఆస్పత్రి సూపరింటెండెంట్ తో సమన్వయం చేసుకోవాలని డీఆర్ డీ ఏ ను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వర్ పాల్గొన్నారు.

## సకాలంలో రైతులకు విత్తనాలు, ఎరువులు సరఫరా చేయాలి
## అఖిల భారత రైతు కూలీ సంఘం

టేకులపల్లి, జూన్09, ప్రజాదర్బార్: సకాలంలో రైతులకు విత్తనాలు, ఎరువులు సరఫరా చేయాలని కోరుతూ సోమవారం టేకులపల్లి మండల తహశీల్దార్ కి అఖిల భారత రైతు కూలీ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు ఎట్టి నరసింహారావు, మండల నాయకులు గుగులోత్ రాంచందర్ లు మాట్లాడుతూ 2025 ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందని, ఇప్పటికే అనేక రకరకాల విత్తనాలు, ఎరువుల కంపెనీలు పుట్టుకొస్తున్నాయని, వీటి ద్వారా అనేక ఇబ్బందులు పడుతున్న రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఇప్పటికే మార్కెట్లో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులతో దళారులు వచ్చి రైతులను మోసం చేస్తున్నారని, విత్తనాలు, ఎరువుల పై కార్పొరేట్ బహుళ జాతి సంస్థల గుత్తాధిపత్యం భారతదేశంలో వ్యవసాయ రంగానికి పెను ముప్పుగా తయారైందని అన్నారు. కార్పొరేట్ నుండి వ్యవసాయ రంగానికి కాపాడుకుందాం రైతాంగ రక్షణ కై అఖిల భారత రైతు కూలీ సంఘం రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి. ప్రసాద్, న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తీ. వెంకటేశ్వర్లు, వెంకట్రామ్, రాజు, సజన్, నర్సింగ్, ధారవత్ భిక్య, పడిత్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 32 ఫిర్యాదులు



నారాయణపేట జిల్లా ప్రతినిధి, జూన్ 9 ( ప్రజా దర్బార్): ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 32 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీదారుల దరఖాస్తులలో పేర్కొన్న సమస్యల పై క్షుణ్ణంగా పరిశీలించి, వెంటనే పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 32 దరఖాస్తులు స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వర్ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు:తహశీల్దార్ లక్ష్మీ నారాయణ



వికారాబాద్ జిల్లాప్రతినిధి, జూన్09(ప్రజాదర్బార్) భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగిందని వికారాబాద్ మండల తహశీల్దార్ లక్ష్మీ నారాయణ అన్నారు.సోమవారం వికారాబాద్ మండల పరిధిలోని గొట్టిముక్కల గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సులో గ్రామంలోని ప్రజల నుంచి రెవెన్యూ సమస్యలతో కూడిన పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా వికారాబాద్ తహశీల్దార్ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ.... గొట్టిముక్కల, మాదారం రెవెన్యూ పరిధి లోని రైతుల నుంచి భూ సమస్యల పత్రాలను స్వీకరించామని చెప్పారు.రైతుల నుంచి మిస్సింగ్ సర్వే నంబర్స్,విరసత్ తదితర సమస్యలతో కూడిన పిర్యాదులు వచ్చాయని వాటిని పరిష్కరిస్తామని అన్నారు.ప్రజల నుంచి ఎన్నో రోజులుగా పేరుకుపోయిన భూ సమస్యలు వచ్చాయని,వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కార మార్గం చూపిస్తామని తెలిపారు.ప్రజలు రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకున్నారని అన్నారు. సదస్సు అనంతరము ప్రజలు రెవెన్యూ సదస్సు బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరేష్,మండల రెవెన్యూ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి..



మంథని,09జూన్, (ప్రజాదర్బార్ )మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1973. 1975 సంవత్సరంలో ఇంటర్మీడియట్ చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మంథని విద్యార్థి యువత వ్యవస్థాపకులు కొండెల మారుతి కోరారు . సోమవారం మంథని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. ఈనెల 15 న మంథని పట్టణంలోని శివ కిరణ్ గార్డెన్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు 2025 సంవత్సరం నాటికి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి నిర్వహిస్తున్నట్లు ప్రతి ఒక్కరుఆనాటి పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని వచ్చి విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో చందుపట్ల సుధాకర్ రెడ్డి కొమురవెల్లి విజయ్ కుమార్ సత్యనారాయణ పాల్గొన్నారు.

# వైభవంగా బీరప్ప స్వామి కళ్యాణం
## హాజరైన మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



ప్రజాదర్బార్, యాచారం, జూన్ 09: బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు యాచారం మండల పరిధిలోనితమ్మ లోనిగూడ గ్రామంలో జరిగిన బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని, ఈ ఏడాది వర్షాలు పుష్కలంగా కురిసి రైతులంతా పాడిపంటలతో సుఖ సంతోషంగా ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో ఆలయాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించి, ఈ కళ్యాణ వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. ఆల యాలు మానసిక ప్రశాంతతను ఇస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకట రమణారెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ కాలె సంతోష మల్లేశ్, సొసైటీ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్ రెడ్డి, మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పాశ్ర భాష, మంచాల మండల పార్టీ అధ్యక్షుడు చీరాల రమేష్, సొసైటీ వైస్ చైర్మన్ యాదయ్య, డైరెక్టర్లు అయిలయ్య, స్వరూప, నరేందర్, శంకర్ నాయక్, వెంకటేష్, నాయకులు యాదయ్య గౌడ్, సత్యపాల్, మహ్మద్ ఖాజా, కాలె గణేశ్, శివ, నాగరాజు, కందుకూరి సాయి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వివేక విద్యా భారతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.2000, 2001. బ్యాచ్

ఆమనగల్ ప్రతినిధి జూన్ 9 ప్రజాదర్బార్ఆమనగల్లు మండలంలో వివేక విద్యా భారతి హై స్కూల్లో 2021 బ్యాచ్ విద్యార్థుల సమ్మేళ నిర్వహించడం అయినది 25 సంవత్సరాలు గడిచిన పెద్దవారైనా విద్యార్థి దశలో బాల బాలికలు చదువుకున్న చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని వివేక విద్యా భారతి హై స్కూల్ లో ఘనంగా నిర్వహించారు ఆనాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఎంతో సంతోషంగా ఆత్మీయత సమ్మేళనం లో సంతోషంగా గడిపారు ఆ కార్యక్రమం లో వారి జీవితాల్లో జరుగుతున్నటువంటి మార్పులు అందరు సమాజంలో మంచి పేరు పెద్దవారు తెలియజేశారు ఆ ఆత్మీయత సమయంలో వెంకటే శ్వర్లు ఉపాధ్యాయులు శివలింగం చందు పాషా పర్వతాలు ఆశలత ఆత్మీయత సమ్మేళనంలో పాల్గొని మునుముం దు అందరూ మంచి రోజు చూసుకొని పాఠశాలలో చదువుకున్న వారందరూ ఆత్మీయత సమ్మేళనంలో పాల్గొని సంతోషంగా గడపాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# భక్తి భావాన్ని పెంపోందికోవాలి :ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్ జూన్ 09 (ప్రజాదర్బార్)ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపోందించు కోవాలని స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ 18వ వార్డు లోని ఇందిరమ్మ కాలనీలో స్థానిక మాజీ కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్ గౌడ్ ప్రోద్బలంతో దాతల సహకారంతో నిర్మించిన,నల్ల పోచమ్మ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. ఈ మేరకు కమిటీ సభ్యులు ఎమ్మెల్యే నీ ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు. గుడిమ ల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, మాజీ మేయర్ మహేందర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్, నాయకులు పాపయ్య యాదవ్, సంగారెడ్డి,హరీష్ గౌడ్,చంద్ర, ప్రకాష్ గౌడ్,లక్ష్మణ్, శ్యాములు, అశోక్ గౌడ్,పులిపాక స్వామి, వెంకటేష్, ప్రకాష్,హీరోలాల్ నాయక్,గోపాల్ నాయక్, గోవిందు నాయక్,యాదగిరి, రవీందర్,రవినాయక్,పూజారి ప్రభుశర్మ, భక్తులు పేద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమిత్ షాను కలిసి పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించాలని వినతి



నిజామాబాద్ జూన్ 9: ప్రజాదర్బార్ ప్రతినిధి: కేంద్ర హోం & సహకార మంత్రి అమిత్ షా తెలంగాణలోని నిజామాబాద్లో జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు అని ఎంపీ అరవింద్ ఒక ప్రకటనలో తెలిపారు.సోమవారం ఢిల్లీలో ఎంపీ అరవింద్ తో పాటు జాతీయ పసుపు బోర్డు చైర్పర్సన్ పల్లె గంగా రెడ్డి కేంద్ర హోం & సహకార మంత్రి అమిత్ షాని కలిసి విజ్ఞప్తి చేయడం జరిగింది తెలంగాణలోని నిజామాబాద్లో జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయ ప్రారంభోత్సవానికి అధికారిక ఆహ్వానాన్ని ఇరువురు అందజేశారు.దేశవ్యాప్తంగా పసుపు రైతులకు చారిత్రాత్మక మైలురాయి అయిన తెలంగాణలోని నిజామాబాద్లో జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించాలనే ఆహ్వానాన్ని అమిత్ షా మనస్పూర్తిగా అంగీకరించారని వారు తెలిపారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో అమిత్ షా జాతీయ పసుపు బోర్డు అధికారిక లోగోను కూడా ఆవిష్కరిస్తారు అని తెలిపారు. ఇది భారతదేశంలో పసుపు పండించే సమాజానికి సాధికారత, ఆవిష్కరణ మరియు ప్రపంచ మార్కెట్ యాక్సెస్ యొక్క కొత్త శకానికి ప్రతీక అని అన్నారు.నిజామాబాద్లో బోర్డు మరియు దాని ప్రధాన కార్యాలయం ఏర్పాటు నరేంద్ర మోదీ, దార్శనిక నాయకత్వంలో,రైతుల గొంతును గౌరవించడానికి మరియు దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న వాగ్దానాలను దృఢ సంకల్పం మరియు సమగ్రతతో నెరవేర్చడానికి భారత ప్రభుత్వం యొక్క నిబద్ధతకు నిదర్శనం అని,ఈ కార్యక్రమం జూన్ చివరి వారంలో జరుగుతుంది అని, ఈ కార్యక్రమం యొక్క ఖచ్చితమైన తేదీ త్వరలో తెలియజేస్తామని తెలిపారు.

# ఘనంగా ఎస్టీయూ 79వ ఆవిర్భావ వేడుకలు

మంచిర్యాల ప్రతినిధి, జూన్09(ప్రజాదర్బార్)రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) 79వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంచిర్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎస్టీయూ భవనంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు భట్టారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, నిజాం పాలన నుండి ఇప్పటివరకు ప్రశ్నించే తత్వంతో, ఉద్యమ ధోరణితో ఎస్టీయూ నిరంతరంగా ఉపాధ్యాయ హక్కుల కోసం పోరాడుతోందని తెలిపారు. విద్యారంగ అభివృద్ధి కోసం సంఘం నిబద్ధతతో పనిచేస్తోందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చీపెల్లి బాపు మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో కరువు భత్యాలు, పీఆర్సీ, పెండింగ్ బకాయిలు, ఆరోగ్య కార్డులు వంటి అంశాలపై సంఘం ఉద్యమ గీతం ఎత్తబోతుందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన రెండవ జిల్లా కార్యవర్గ సమావేశంలో ప్రధాన కార్యదర్శి నివేదికను సభ ఆమోదించింది. అనంతరం పదవీ విరమణ పొందిన బీసగోని శంకర్ గౌడ్, కొండు భీంరావు, కోటేశ్వర్ రెడ్డిలను ఘనంగా సన్మానించగా, అదనపు ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన వరహాల కరుణాకర్, బండి మాధవిలను అభినందించారు.

## సుక్మోత్ సేవా సంఘం ఆధ్వర్యంలో చిల్డ్రన్ డెవలప్మెంట్ అండ్ సమ్మర్ క్యాంప్



పినపాక, జూన్ 09, (ప్రజాదర్బార్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం జానంపేట సుక్మోత్ సేవా సంఘం ఆధ్వర్యంలో కొత్తూరు కాలనీలో చిల్డ్రన్ డెవలప్మెంట్ అండ్ సమ్మర్ క్యాంప్ ను రెండు రోజులు నిర్వహించారు. పిల్లలకు ఆటలు, పాటలతో పాటు చదువు పట్ల ఆసక్తిని కలగజేసే విషయాలను తెలియచేయడం, తల్లిదండ్రులు మాట విని మంచి నడవడిక నడుచున్నట్లుగా వారికి బోధించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు వాటర్ బాటిల్స్ డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సుక్మోత్ సేవా సంఘం అధ్యక్షులు వగలబోయిన వేణు కుమార్, గీతాంజలి, సోయం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

కుల్కచర్ల, జూన్ 09(పరిగి,(ప్రజాదర్బార్)ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతోపాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్నం భోజనం లాంటి ఎన్నో సదుపాయాలు కల్పించడం జరిగిందని,బడీడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కుల్కచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ లో బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం సతీష్, రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ నుండి అరుణాచలం రామేశ్వరానికి బస్సు...

నిర్మల్, జూన్ 9 (ప్రజా దర్బార్, ప్రతినిధి)నిర్మల్ నుండి రామేశ్వరానికి సూపర్ లగ్జరీ బస్సు నడుపుతున్నట్లు డిపోమేనేజర్ కే. పండరి తెలిపారు.నిర్మల్ నుండి అరుణాచలం,పళని, మధురై, పాథాల శెంబు,రామేశ్వరం ధనుష్కోడి యాత్రలకు బస్సు నడుపుతున్నట్లు ఆయన తెలిపారు.రామేష్వరమ్ వరకు బస్సు వెళ్లి తిరిగి అరుణాచలం గిరి ప్రదక్షిణ దర్శనం చేయించుని నిర్మల్ చేరుకుంటుందని ఆయన తెలిపారు .ప్రయాణపు తేదీ ఛార్జి వివరాలకు 9959226003, 8328021517, 7382842582 సంప్రదించాలని తెలిపారు.అలాగే 36 మంది ప్రయాణికులు ఉంటే ఎక్కడికైనా బస్సు సౌకర్యం కలిపిస్తామని డిపోమేనేజర్ తెలిపారు.

# ములుగులో అంబేద్కర్ రాజ్యాంగానికి చోటు లేదా...?

## - సీతక్క రాజ్యాంగం ఒకటుందా....!?- వై.సతీష్ రెడ్డి బిఆర్ఎస్ రెడ్కో మాజీ చైర్మన్

ములుగు, జూన్ 09 (ప్రజాదర్బార్) : ములుగు జిల్లాలో మంత్రి సీతక్క రాజ్యాంగం నడుస్తోందని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి చోటు లేకుండా పోతోందని కాంగ్రెస్ ప్రభుత్వం, నాయకులు రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నారనీ వై.సతీష్ రెడ్డి బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్, మాజీ రెడ్కో చైర్మన్ సోమవారంఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ..ప్రభుత్వ అధికారుల దగ్గర ఉండాల్సిన ఇందిరమ్మ పట్టాలు, కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేయడమే దీనికి నిదర్శనమని సతీష్ రెడ్డి ఆరోపించారు. ప్రభుత్వం ప్రజల సొమ్ముతో కడుతున్న ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు కాంగ్రెస్ నాయకులు ఎందుకు ఇస్తున్నారు..? ఆ ఇండ్లు ఏమైనా కాంగ్రెస్ నాయకుల సొంత డబ్బులతో కట్టిస్తున్నారా, మంత్రి సీతక్క తన అక్రమ సంపాదన నుంచి తీసి ప్రజల కట్టిస్తున్నారా.? ప్రజాధనంతో ఇస్తున్న ఇండ్ల విషయంలో కాంగ్రెస్ నాయకులు ఎందుకు ఎందుకు ప్రవేశించారూ..? వాళ్ళ చేతికి ఎలా వెళ్లాయి..?స్థానికంగా ఉన్న అధికారులు ఏం చేస్తున్నారు..? ఆ పట్టాలను వారి చేతుల్లో ఎలా పెట్టారు..? అంటే అధికారులు కూడా తమ విధులను సక్రమంగా నిర్వహించడం లేదని అన్నారు. మంత్రి సీతక్క ప్రైవేట్ సైన్యంలా పని చేస్తున్నారనీ అనే విషయం దీని ద్వారా స్పష్టమవుతోందనీ,లేకపోతే అధికారులే స్వయంగా పట్టాలు ఇస్తే ఉద్యోగంలో నుండి తీసేస్తామని సీతక్క గాని, స్థానిక కాంగ్రెస్ నాయకులు గాని బెదిరించారా..? దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించాలన్నారు. ప్రైవేటు వ్యక్తుల చేతికి ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అప్పజెప్పిన కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలి సతీష్ రెడ్డి డిమాండ్ చేశారు.



# బిఆర్ఎస్‌లో నుంచి బిజెపిలో చేరిక

కొత్తూరు, జూన్ 09 ( ప్రజా దర్బార్):కొత్తూరు మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు అమడపురం రణధీర్ గౌడ్ కుమ్మరిగూడ గ్రామ బిజెపి నాయకులు ప్రదీప్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య , బీజేపీ రాష్ట్ర యువమోర్చా అధ్యక్షులు సేవెల్ల మహేందర్ సమక్షంలో సోమవారం కొత్తూరు మున్సిపాలిటీ కుమ్మరిగూడ గ్రామం నుంచి న్యాయవాది ప్రవీణ్ కుమార్ బిజెపి పార్టీతీర్థంపుచ్చుకున్నారు.ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రవీణ్ కుమార్ సుదీర్ఘకాలం 12 సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీలో పనిచేయడం జరిగింది కానీ రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ కి భవిష్యత్తు లేదని ఈ నిర్ణయం తీసుకుంటున్నట్టు తెలిపారు .ఏదైతే దేశంలో ఈ జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులు మరియు నరేంద్ర మోడీ ప్రవేశపెట్టినటువంటి పథకాలు దేశం కోసం నరేంద్ర మోడీ తీసుకున్నటువంటి నిర్ణయాలకు ఆకర్షితులై బీజేపీ పార్టీలో చేరడం జరిగిందనీ పేర్కొన్నారు .అదేవిధంగా నేను భారతీయ జనతా పార్టీ కోసం కష్టపడి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.కొత్తూరు మున్సిపాలిటీ బిజెపి మాజీ అధ్యక్షులు నాగరాచారి,కొత్తూరు మున్సిపాలిటీ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# భూమి సమస్యలకు భూ భారతి పరిష్కారం

# -మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి




దేవరకొండ (కొండ మల్లేపల్లి), జూన్ 9, (ప్రజాదర్బార్): భూమి సమస్యలకు భూ భారతి పరిష్కారామని, రైతులు భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కొండ మల్లేపల్లి మండల మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి అన్నారు. సోమవారం కొండ మల్లేపల్లి మండల పరిధిలోని కోల్ ముంతల్ పహాడ్ గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సును సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలకు వచ్చే రెవెన్యూ అధికారులు సమస్యలకు పరిష్కారం చూపుతారన్నారు. ప్రతి రైతుకు మేలు చేసే విధంగా భూ భారతి చట్టం రూపొందించడం జరిగిందన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు గ్రామాల్లో పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. మనిషికి ఆధార్ కార్డులాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుం దని, దీని ద్వార భూ అక్రమాలకు చెక్ పెట్టవచ్చని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ఎం.నరేందర్, సీనియర్ అసిస్టెంట్ దయాకర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ కవిత, మాజీ ఎంపీటీసీలు మాడుగుల యాదగిరి, రమావత్ రాణి రాజు నాయక్, గంధం సురేష్, భాస్కర్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు ఉన్నారు.



# వృద్ధురాలి తలపై కొట్టి చంపి బంగారం అపహరణ

ప్రజాదర్బార్(వరంగల్ క్రైమ్/గీసుగొండ) జూన్ 9: ఇంట్లో ఒంటరిగా ఉంటున్న వృద్ధురాలు పై దాడి చేసి ఇనుప డంబెల్ తో తలపై కొట్టి చంపి ఒక గుర్తు తెలియని దుండగులు మెడలో ఉన్న బంగారాన్ని ఎత్తుకెళ్లిన సంఘటన సోమవారం వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గీసుగొండ మండలం స్థంభంపల్లి గ్రామానికి చెందిన పోచన స్వరూప (70) భర్త చనిపోవడంతో ఇంట్లో ఒంటరిగానే ఉంటుంది. స్వరూపకు ఒక కొడుకు పోచన రమేష్ అనే వ్యక్తి సబ్ రిజిస్టార్ ఆఫీస్ లో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్నాడు. రమేష్ వృత్తిరీత్యా గత మూడు నెలల క్రితం భార్యాపిల్లలతో కలిసి హనుమకొండలో కిరాయికుంటున్నాడు. స్థంభంపల్లి లో స్వరూప ఒక్కతే ఒంటరిగా ఇంట్లో ఉంటుంది. ఈ మధ్య ములుగు జిల్లాలోని తన



కూతురు ఇంటికి వెళ్లి గురువారం రోజున స్థంభంపల్లి తిరిగి వచ్చి ఒకతే ఉంటుంది. కాగా ఆదివారం రోజు రాత్రి 9 గంటల సమయంలో స్థంభంపల్లి లో వారి ఇంటి పక్కకు కిరాయికి ఉంటున్న మరిగిద్దె సుజాత అను ఆమె ఇంటి ముందు లైట్లు బంద్ చేసి ఉన్నాయని వచ్చి చూడగా కిచెన్ రూమ్ డోర్ తెరిచి ఉంది. ఇంట్లో కూడా లైట్లు బంద్ చేసి ఉన్నాయని లోపలికి వెళ్లి లైట్ వెయ్యగా పోచన స్వరూప బెడ్ రూమ్ లో రక్తపు మడుగులో చనిపోయి కనపడినట్లు తెలిపారు. వెంటనే ఆమె తన కొడుకు పోచన రమేష్ కు సమాచారం అందించగా వెంటనే వచ్చి చూడగా తన తల్లి స్వరూప చనిపోయి ఉందని తెలిపారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఇనుప డంబెల్ తో తన తల్లి తలపై కొట్టి చంపి ఆమె మెడలో ఉన్న రెండున్నర తులాల పుస్తెలతాడు, తులం చెవుల కమ్మలు వాటి విలువ 2,10,000, అలాగే మెయిన్ బెడ్ రూమ్ లోని బీరువా పగలగొట్టి అందులో ఉన్న 10,000 రూపాయలు గుర్తుతెలియని దుండగులు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. వృద్ధురాలు స్వరూప కొడుకు పోచన రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుని కొరకు గాలింపు చర్యలు చేపడుతున్నామని సీఐ మహేందర్ తెలిపారు.

## కాంగ్రెస్ ఎన్నికల హామీలను నెరవేర్చాలి :బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



పినపాక, జూన్ 09, ప్రజాదర్బార్: కాంగ్రెస్ ఎన్నికల హామీలను నెరవేర్చాలని బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి అన్నారు. జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపుమేరకు పార్టీ శ్రేణులతో కలిసి సోమవారం తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అనంతరం తాసిల్దార్ గోపాలకృష్ణ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే తెలంగాణ ప్రజల తరపున సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీయడం పార్టీ శ్రేణుల కర్తవ్యం అన్నారు. జాబ్ క్యాలెండర్ సాక్షాత్ ముఖ్యమంత్రి ప్రకటించిన దాని ఊసే లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భవాని శంకర్, మాజీ ఎంపీపీ గుమ్మడి గాంధీ, సహకార సంఘ చైర్మన్ రవి శేఖర్ వర్మ, వైస్ చైర్మన్ బత్తుల వెంకటరెడ్డి, జహంగీర్, కొండేరు రాము, సత్తిబాబు, సీనియర్ నాయకులు వాసు బాబు, మాజీ ఎంపీటీసీ సత్యం, శేఖర్, కామేష్, తదితర సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి...

మేడ్చల్ జిల్లా,కలెక్టరెట్,జూన్ 09(ప్రజాదర్బార్): ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను జాప్యం లేకుండా సత్వరమే పరిశీలించి పరిష్కరించాలను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లో నిర్వహిం చిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి డిఆర్ఓ హరిప్రియతో కలిసి జిల్లా అదనపు కలెక్టరు (70) దరఖాస్తులు స్వీకరించారు. అదనపుకలెక్టరు మాట్లాడుతూ.. .ఎంతో వ్యయ,ప్రయాసల కోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు.ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో



ఏలాంటి జాప్యం ఉండకూడదని అదనపు కలెక్టరు స్పష్టం చేసారు. అదేవిధంగా తిరస్కరించే ధరఖాస్తుల గురించి అర్జీదారులకు ఎందుకు తిరస్కరిస్తున్నామనే విషయాన్ని తప్పనిసరిగా వివరంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి,వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విపత్తు నిర్వహణ సమన్వయంతో చేపట్టాలి

ఖమ్మం ప్రతినిధి, జూన్? 9 (ప్రజాదర్బార్?) : విపత్తు నిర్వహణ కార్యక్రమాలను సమన్వయంతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టర్, కలెక్టరేట్ సమావేశం మందిరంలో విపత్తుల నిర్వహణపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డితో కలిసి సంబంధిత ఎస్డీఆర్ఎఫ్ పోలీస్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. 2023 లో వచ్చిన 24 అడుగుల వరద అతి పెద్దది అనుకుంటే 2024 సంవత్సరంలో 40 అడుగుల వరద వచ్చిందని అన్నారు. ఆ సమయంలో సామాజిక మాధ్యమాల్లో చాలా మేరకు తప్పుడు ప్రచారాలు జరిగాయని అన్నారు. ఖమ్మం జిల్లాలో వరద ఉధృతి అధికంగా ఉండటం, ఎస్.డి.ఆర్.ఎఫ్, ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలు ముందుగా వల్ల చాలా ఇబ్బందులకు గురి అయ్యామని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో వరద పరిస్థితులపై అప్రమత్తంగా ఉండేందుకు ముందస్తు చర్యలు చేపట్టామని అన్నారు. మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో కురిసే వర్షం వివరాలను కూడా ట్రాక్ చేస్తు, మున్నేరు, ఇతర నదుల ప్రవాహాల వివరాలను వాట్సప్ గ్రూపుల ద్వారా జిల్లా అధికారులకు ఎప్పటికప్పుడు అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

# ఓయూ పిఎచ్ డి ఇంట్రెన్స్ టెస్ట్ లో సత్తా చాటిన వికారాబాద్ జిల్లా వాసులు

వికారాబాద్ జిల్లాప్రతినిధి, జూన్09(ప్రజాదర్బార్) తెలంగాణలోని ఉస్మానియా యూనివర్సిటీ లో పీహెచ్డీ కోర్సు లో ప్రవేశాలకు నిర్వహించినఓయూ పిఎచ్ డి ఎంట్రెన్స్ టెస్ట్ 2025 ఫలితాలు సోమవారం సాయంత్రం 04.00 గం.లకు విడుదల కావడం జరిగింది. గణిత శాస్త్రం విభాగంలో వికారాబాద్ జిల్లా రామయ్య గూడ కు చెందిన కల్లెట్ల రేఖ 8వ ర్యాంకు (51 మార్కులు) మరియు మర్పల్లి మండలానికి చెందిన యెదిరె శ్రావణ్ కుమార్ 16వ ర్యాంకు (48 మార్కులు) సాధించారు. వీరు వికారాబాద్ లోని మ్యాథ్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ లో కోచింగ్ తీసుకోవడం జరిగింది.రేఖ, ఉస్మానియా యూనివర్సిటీలో ఎం.ఎస్సీ (మ్యాథ్స్ ) 2022 లో పూర్తి చేసింది. గతంలో 2023 లో టిఎస్ పిఎస్ సి నిర్వహించిన జూనియర్ లెక్చరర్స్(మ్యాథమెటిక్స్) ఎగ్జామ్ లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ 1:2 వరకు వెళ్లడం జరిగింది. అయితే తను ప్రస్తుతం ఈ పీహెచ్డీ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించినందుకు తను డాక్టరేట్ సాధించాలని మరియు రీసెర్చ్ కొనసాగిస్తూ రాబోయే ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లు అయినటువంటి జూనియర్ లెక్చరర్స్,డిగ్రీ లెక్చరర్స్ వంటి వాటికి ప్రిపేర్ అవుతానని మరియు ఖచ్చితంగా ప్రభుత్వ ఉద్యోగం సాధిస్తానని తెలియజేసింది.





శ్రావణ్ కుమార్, 2023 లో టీఎస్పీఎస్సీ నిర్వహించిన జూనియర్ లెక్చరర్స్(మ్యాథమెటిక్స్) ఎగ్జామ్ లో ప్రభుత్వ ఉద్యోగం సాధించడం జరిగింది. అయితే మార్చి నెలలో ప్రభుత్వం వీరికి నియామక పత్రాలు అందజేసింది. ప్రస్తుతం గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, బుధేరా, సంగారెడ్డి జిల్లా,లో జూనియర్ లెక్చరర్ (మ్యాథమెటిక్స్) గా విధులు నిర్వహిస్తున్నారు. అయితే తను కూడా పిహెచ్డి చేసి డాక్టరేట్ సాధించాలని అదేవిధంగా డిగ్రీ లెక్చరర్ మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ కావడం తన లక్ష్యమని తెలియజేశారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులు పీహెచ్డీ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించడం వికారాబాద్ జిల్లాకి గర్వకారణం అని అకాడమీ నిర్వాహకులు రత్నాకర్ తెలియజేశారు.